తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 233
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 07-04-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories
Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009



మహిళల ఖాతాల్లో ఏడాదికి రూ.లక్ష 5 గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల... తెలంగాణ తరహాలో జాతీయ స్థాయిలో 5 గ్యారంటీలు పక్కా అమలుచేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టోను రాహల్ గాంధీ విడుదల చేశారు... కాంగ్రెస్ మేనిఫెస్టోను ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవిష్కరించారు. హైదరాబాద్ తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జాతర సభలో 5 గ్యారంటీలతో మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సభలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ అంటే తప్పనిసరిగా అమలవుతుందనే నమ్మకం ప్రజల్లో ఉందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో మేనిఫెస్టో విడుదల చేసి... అమలుచేస్తున్నామన్నారు. ఇప్పుడూ జాతీయ స్థాయిలో 5 గ్యారంటీలు అమలు చేసేందుకు కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించామన్నారు.

# కేంద్రంలో మోదీ పాలనకు చరమగీతం పాడాలి

## మహిళల ఖాతాల్లో ఏడాదికి రూ. లక్ష 5 గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల...



- యువ న్యాయం భారతదేశంలో నిరుద్యోగులకు రూ. లక్ష శిక్షణ భృతి, ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందించేందుకు ఏడాది పాటు అప్రెంటిస్ షిప్, 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, యువత కోసం రూ.5 వేల కోట్ల కొత్త స్టార్టప్ ఫండ్
- నారీ న్యాయం మహిళలు అటు ఆఫీసుల్లో, ఇటు ఇంట్లో రెండు చోట్లా ఉద్యోగాలు చేస్తున్నారని రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ సర్కారు వచ్చాక చాలా మంది నిరుపేదలుగా మారారని ఆరోపించారు. అందుకే నారీ న్యాయ్ పథకాన్ని తీసుకువస్తున్నామన్నారు. నారీ న్యాయ్ కింద ప్రతీ కుటుంబంలో ఒక మహిళకు రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఈ పథకం ద్వారా దేశ ముఖ చిత్రం మారబోతుందన్నారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.లక్ష జమ చేస్తామని ప్రకటించారు. దేశంలో పేదరికాన్ని తగ్గించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు.
- రైతు న్యాయం దేశంలో ప్రతి రోజు 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ ప్రభుత్వం దేశంలోని సంపన్నులకు రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ

...మిగతాది 2 లో

## ఎన్నికల సంఘంలోనూ మోదీ మనుషులు

"బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా పనిచేసిందో మీకు తెలుసు. వేల మంది ఫోన్ ట్యాపింగ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ పోలీసులు, ఇన్ టెలిజెన్స్ అధికారులను దుర్వినియోగం చేసి వేల మంది ఫోన్లు ట్యాపింగ్ చేశారు. ప్రభుత్వం మారగానే గత ప్రభుత్వ డేటాను ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడి వేల కోట్లలో డబ్బులు వసూలు చేసింది. మాజీ సీఎం కేసీఆర్ తరహాలా దిల్లీలో మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది. ఈడీ గతంలో కేంద్ర సంస్థ...ఇప్పుడు ఎక్స్ టార్షన్ సంస్థగా మారింది. బీజేపీ ప్రపంచంలోనే పెద్ద వాషింగ్ మిషన్. ఎన్నికల సంఘంలో కూడా నరేంద్ర మోదీ మనుషులు ఉన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద కుంభకోణం ఎలక్టోరల్ బాండ్లు. సీబీఐ దాడులు చేసిన సంస్థలు బీజేపీకి వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చాయి. వేల కోట్ల ప్రాజెక్టులు తమ దగ్గర సంస్థలకు ఇచ్చుకుంది బీజేపీ. తెలంగాణలో బీజేపీ బీ టీమ్ ను ఓడించాం. దేశంలో బీజేపీని ఓడిస్తాం."

- రాహుల్ గాంధీ



## కేసీఆర్.. చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తా..

బిడ్డా కేసీఆర్, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు... రేవంత్ రెడ్డిని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తుక్కుగూడ 'జన జాతర' సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఏదో కూతురు జైలుకు వెళ్లిందని, కేసీఆర్కు కాలు విరిగిందని ఇప్పటి వరకు ఓపిక పట్టామని... కానీ ఇక ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమన్నారు. కేసీఆర్ కుటుంబానికి జైల్లో డబుల్ బెడ్రూం కట్టిస్తానని వ్యాఖ్యానించారు. వెంట్రుక కూడా పీకలేడు అంటావా... ఇవేం మాటలు.. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే మీ ఒంటిమీద నూలుపోగు ఉండదని హెచ్చరించారు.
నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్ అన్నారు. ఆ మధ్య కొన్ని కుక్కలు మొరిగాయి... ఇప్పుడు ఓ నక్క బయలుదేరిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్కు తాను ఓ సవాల్ విసురుతున్నాని... డబుల్ బెడ్రూంలు కట్టించిన చోట వాళ్లు ఓట్లు అడగాలని, ఇందిరమ్మ ఇళ్ళు ఉన్నచోట మేం అడుగుతామన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ప్రజలను పీడించారని ఆరోపించారు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఈ పదేళ్ల కాలంలోనే వందేళ్ల విధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. భాష గురించి మాట్లాడే కేసీఆర్ భాషనే సరిగా లేదన్నారు.
మనకు 14 సీట్లు వస్తే కేంద్రం నుంచి నిధులు వస్తాయన్నారు. బీఆర్ఎస్ను తొక్కిన ఉత్సాహంతో బీజేపీని తొక్కేయాలని పిలుపునిచ్చారు. గంటకో డ్రెస్ మార్చే మోదీ కావాలా? ప్రజల కోసం ఎండలో తిరిగిన రాహుల్ గాంధీ కావాలా? అని ప్రశ్నించారు. వంద రోజుల పాలన మీ ముందు ఉన్నది... ఇచ్చిన హామీలు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామన్నారు. 100 రోజుల పాలన నచ్చితే కాంగ్రెస్కు తెలంగాణలో పద్నాలుగు సీట్లు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఇవి కేవలం ఎన్నికలు మాత్రమే కాదని... దేశాన్ని రక్షించే ప్రయత్నమన్నారు.

## కవితను ప్రశ్నించనున్న సీబీఐ కోర్టును ఆశ్రయం



జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో సంచలనాలు నమోదవుతున్నాయి. ఇప్పటికే ఈ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత , ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తీహార్ జైలులో ఉన్నారు. తాజాగా, కవితను ప్రశ్నించేందుకు అనుమతివ్వాలని సీబీఐ ప్రత్యేక కోర్టులో శుక్రవారం పిటిషన్ వేయగా.. అందుకు అనుమతించింది. ఈ క్రమంలో కవిత దీనిపై రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. లిక్కర్ కేసులో సీబీఐ విచారణకు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకు అనుమతిచ్చిన ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను..

మిగతాది 2 లో

## యుపిఐ విధానం ద్వారా బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్

- రెపోరేటు యథాతథంగా కొనసాగింపు
- 202425కు జిడిపి అంచనా 7 శాతం
- ఆర్బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడి




జయభేరి, ముంబై ఏప్రిల్ 6:

యుపిఐ (యునిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్) విధానం ద్వారా బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్ చేసే సౌకర్యాన్ని త్వరలో తీసుకురానున్నామని ఆర్బిఐ (భారతీయ రిజర్వు బ్యాంక్) గవర్నర్ శక్తికాం త దాస్ ప్రకటించారు. ఆర్బిఐ ఎంపిసి (ద్రవ్యపరపతి విధాన కమిటీ) సమీక్ష వివరాలను గవర్నర్ శక్తికాంత దా స్ మీడియాకు వెల్లడించారు. యుపిఐ సిస్ట మ్ ద్వారా కూడా బ్యాంకులో డబ్బులు డి పాజిట్ చేయవచ్చని, ఈ సదుపాయంతో ప్రాంతాలకు

...మిగతాది 2 లో

## దొంగ పాస్పోర్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదు

- కెసిఆర్ వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం



జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 6

కరీంనగర్ పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మేం కాంట్రాక్టర్లను దోచుకుని రాజకీయం చేయడం లేదని విమర్శించారు. శనివారం గాంధీ భవన్ లో ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... దొంగ పాస్పోర్టులు అమ్మి రాజకీయాల్లోకి రాలేదని కెసిఆర్ పై ఫైరయ్యారు.తెలంగాణలో ఇవాళ ఉన్న పరిస్థితికి కారణం కెసిఆరేనని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో కెసిఆర్ ను జనమే బొంద పెడతారన్నారు. రాష్ట్ర పరిస్థితిపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము కెసిఆర్కు లేదన్నారు. త్వరలో బిఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందని చెప్పారు. 25మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరబోతున్నట్లు కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి ఉత్తమ్.



## ప్రజల్లోకి కేసీఆర్ వెళ్తుంతే నిద్ర పట్టడం లేదా

జయభేరి, మెదక్, ఏప్రిల్ 6:

కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే మంత్రులకు నిద్ర పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. జహీరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మంత్రులు చేసిన వ్యాఖ్యలపై ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మంత్రులు తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. రైతుల సమస్యల గురించి కేసీఆర్ మాట్లాడితే అమాత్యులు ఆయన్ను తిడుతున్నారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 మంది బీఆర్ఎస్

...మిగతాది 2 లో

## టిఆర్ఎస్ గా మారనున్న బిఆర్ఎస్ పార్టీ !

- ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించేందుకు కుట్ర
- జైలుకు పోతే పోతా..ఎర్రబెల్లి దయాకర్ రావు



జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 6

బిఆర్ఎస్ పార్టీని టిఆర్ఎస్ గా మార్చే ఆలోచన చేస్తున్నామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించేందుకు కుట్ర పన్నుతున్నారని ఎర్రబెల్లి వెల్లడించారు. జైలుకు పోతే పోతా.. కానీ పార్టీ మారను అని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. గతంలో రైతుల కోసం పోలీసులతో దెబ్బలు తిని మూడు సార్లు జైలుకు వెళ్లి వచ్చానని గుర్తుచేశారు. హామీల అమలు అడిగితే కేసులతో భయపెడుతున్నారని ఆయన ఆరోపించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు హడ్కో నిధులు

- రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తుపై తొలి దశలో రూ. 3000 కోట్లను రుణం



జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 6:

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధుల కొరత తీరనున్నది. రాష్ట్ర ప్రభుత్వం పూచీకత్తుపై తొలి దశలో రూ. 3000 కోట్లను రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు రుణం ఇచ్చేందుకు హడ్కో అంగీకరించింది. ప్రతి

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## 5 గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల...

చేసిందని ఆరోపించారు. కానీ రైతులు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేదన్నారు. అందుకే రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తుందన్నారు. దేశంలోని ప్రతీ రైతు పండించే పంటకు MSP ప్రకటిస్తామన్నారు. స్వామి నాథన్ కమిటీ సిపార్సుల ప్రకారం ఎమ్ఎస్పీ ధరలు నిర్ణయిస్తామన్నారు.

- శ్రామిక న్యాయం కార్మికులకు, కూలీలకు కనీస వేతనాలు తీసుకువస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. MGNREGA కింద రోజుకు రూ.400 ఇస్తామన్నారు.
- సామాజిక న్యాయం దేశంలో 50 శాతం జనాభా వెనుకబడిన తరగతులు, 15 శాతం దళితులు, 8 శాతం గిరిజనులు, 15 శాతం మైనర్టీలు, 5 శాతం జనరల్ కేటగిరీ ప్రజలు ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు. మొత్తం 90 శాతం జనాభాలో పెద్ద కంపెనీల్లో వీళ్లు కనిపించడంలేదన్నారు. దేశంలోని పెద్ద కంపెనీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీల ఓనర్లు లేరన్నారు. బడ్జెట్ లోని 100 రూపాయల్లో కేవలం 6 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలపై ఖర్చు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశాన్ని ఎక్స్ రే తీస్తుందన్నారు. తెలంగాణలో మాదిరిగా దేశం మొత్తం కుల గణన అమలుచేస్తామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆర్థికపర సర్వే చేస్తామన్నారు. దేశ సంపద ఎవరి దగ్గర ఉందో ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఈ చారిత్రక అడుగుతో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామన్నారు. దేశంలోని అన్ని రంగాల్లో వెనుకబడిన తరగతులకు వారి హక్కులు కల్పిస్తామన్నారు.

## నిద్ర పట్టడం లేదా..

ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అంటున్నారని.. ఆయనకు సిగ్గు ఉందా.? అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ తన మేనిఫెస్టోలో ఇతర పార్టీ వాళ్లను పార్టీలోకి తీసుకోవద్దని పెడతారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి తీసుకుంటామని అంటున్నారంటూ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల తర్వాత అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ్లీ అధికారంలోకి రాదని హరీష్‌రావు జోస్యం చెప్పారు. 'మీరు ఎన్ని చేస్తారో చేయండి. కానీ గుర్తు పెట్టుకోండి. మేము వడ్డీతో సహా మీకు తిరిగి ఇస్తాం.' అని హెచ్చరించారు. మీరు ఎన్ని చేసినా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకూ మిమ్మల్ని వదిలిపెట్టమని.. వెంట పడతామని అన్నారు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. '200 మంది ఆత్మహత్య చేసుకుంటే కాంగ్రెస్ నేతలకు పరామర్శించడానికి సమయం లేదు. కేసీఆర్ హయాంలో పుట్ల కొద్దీ ధాన్యం పండితే.. కాంగ్రెస్ హయాంలో పుట్టెడు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదు. ఎకరానికి రూ.15 వేల ఆర్థిక సాయం చేయలేదు. పంటకు మద్దతు ధర ఇవ్వలేదు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదు. కేంద్రంలో ఉన్న బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రైతులకు సహాయం చేయాలి. కేసీఆర్ కాలు పెట్టగానే బీజేపీ కళ్లు తెరిచి దీక్షలు చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు వెంటనే ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం ఇవ్వాలి. కాంగ్రెస్ నేతలు చిల్లర, బోగస్ మాటలు పక్కన పెట్టి రైతుల్ని ఆదుకోవాలి.' అని డిమాండ్ చేశారు. 'అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఊపు తగ్గింది. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి.. ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు. రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు, మక్కలకు రూ.500 బోనస్, రూ.4 వేల పింఛన్, రైతుబంధు రూ.15 వేలు, మహిళలకు రూ.2,500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం, రూ.4 వేల నిరుద్యోగ భృతి, ఆడపిల్లలకు ఉచిత స్కూటీ అందిన వాళ్లే కాంగ్రెస్ కు ఓటెయ్యండి. అందని వాళ్లు బీఆర్ఎస్ కు ఓటెయ్యండి. ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి.' అంటూ హరీష్‌రావు పిలుపునిచ్చారు.

## ఇందిరమ్మ ఇళ్లకు హడ్కో నిధులు

అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఏటా 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత నెలలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్రప్రభుత్వం సూత్రప్రాయంగా ప్రారంభించింది. లోక్ సభ ఎన్నికలు ముగిసిన తరువాత అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చట్టింది. నిధుల కొరత రాకుండా హడ్కో నుంచి రుణం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ ప్రాంతంలో నిర్మించే ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంది. కేంద్ర నుంచి ఈ మొత్తాన్ని కూడా సేకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది.ఇళ్ల నిర్మాణానికి దశల వారీగా రుణం ఇవ్వాలని కూడా హడ్కో నిర్ణయించింది. తొలి దశలో రూ. 850 కోట్లు విడుదల చేయాలని నిర్ణయించుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయని సమాచారం. ఇందిరమ్మ ఇళ్లను ఇళ్లు లేని వారికి ఇస్తారా, లేక ఇళ్లు లేని మహిళల పేరిటే ఇస్తారా? అన్నది శేష ప్రశ్న. ఎందుకంటే ఒంటరి పురుషులు, వృద్ధులను లెక్కలోకి తీసుకోరా అన్నది కొందరి ప్రశ్న.

## బ్యాంకుల్లో డబ్బును డిపాజిట్

డబ్బు పంపే సమయం ఆదా అవుతుందని ఆయన వివరించారు.

ప్రస్తుతం నగదు తీసుకుని మెషిన్లో వేయాలి, మొత్తం ప్రక్రియ పూర్తయితేనే డబ్బు ఖాతాకు బదిలీ అవుతుంది. అయితే ద్వారా నగదు డిపాజిట్ల కు ఆర్బీఐ అనుమతినిచ్చిందని శక్తికాంత తెలిపారు. ప్రస్తుతం కార్డు రహి త నగదును ఎటిఎం నుంచి విత్రా ప్రస్తుతం చాలా మంది వినియోగదారులు ఏటిఎంలలో డబ్బును డిపాజిట్ చేసేందుకు నగదుతోపాటు డెబిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఈ నగదు డిపాజిట్ యంత్రాలు బ్యాంకు ఉద్యోగుల పనిని తగ్గించడంలో ఎంతగానో దోహదం చేస్తున్నాయి. దీంతో బ్యాంకుల వద్ద పొడవైన క్యూలు కూడా తగ్గాయి. అందువల్ల ఈ సేవను మరింత విస్తరించాలని నిర్ణయించుకున్నామని ఆర్బీఐ గవర్నర్ అన్నారు.

బ్యాంకులో యుపిఐ ద్వారా డబ్బు డిపాజి ట్ చేసేందుకు సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో విడుదల చేస్తామని ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. ప్రస్తుతం ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్స్ట్రుమెంట్స్ (పిపిఐ) ద్వారా యుపిఐ చెల్లింపును పిపిఐ జారీచేసేవారి వెబ్ లేదా మొబైల్ యాప్ ద్వారా మాత్రమే చేయవచ్చు. ఇప్పుడు పిపిఐ వాలెట్ ద్వారా యుపిఐ చెల్లింపు చేయడానికి థర్డ్ పార్టీ యుపిఐ యాప్ను అనుమతించే ప్రతిపాదన ఉంది. అంతేకాకుండా చిన్న లావాదేవీలకు కూడా డిజిటల్ చెల్లింపులు ప్రోత్సహిస్తామని గవర్నర్ అన్నారు.

కొత్త వ్యవస్థ ఎలా పని చేస్తుంది?

యుపిఐ ద్వారా నగదు డిపాజిట్ చేసే ఈ విధానం ప్రస్తుతం కొనసాగుతున్న విత్డ్రా ప్రక్రియను పోలి ఉంటుంది. ప్రస్తుతం కార్డ్లెస్ నగదును విత్డ్రా చేయాలనుకుంటే, యుపిఐ కార్డ్లెస్ నగదు ఎంపికను ఎంచుకోవాలి. దీని తర్వాత మొత్తాన్ని ఎంపిక చేసుకోవాలి. క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసిన తర్వాత యుపిఐ పిన్ను నమోదు చేయడం ద్వారా డబ్బును విత్డ్రా చేసుకోవచ్చు. డబ్బులు డిపాజిట్ చేసే విధానం కూడా ఇదే విధంగా ఉండబోతోంది.

**ఇఎంఐ చెల్లించే వారికి ఊరట లేదు**

వడ్డీ రేట్లు తగ్గుతాయని ఆశించిన ఇఎంఐ చెల్లింపుదారులు, ప్రజలు నిరాశే ఎదురైం ది. ఆర్బీఐ సమీక్షలో బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ మరోసారి రెపో రేటును 6 మంది సభ్యులలో 5 మంది స భ్యులు రెపో రేటును మార్చకూడదని ఓటు వేశారు. రెపో రేటును 6.50 శాతం వద్ద స్థిరంగా ఉండనివ్వాలని ఎంపిసి నిర్ణయించినట్లు గవర్నర్ తెలిపారు. ఆర్బీఐ క్ష్మీపో రేటులో ఎలాంటి మార్పు చేయకపోవడం ఇది వరుసగా ఏడోసారి.


రిజర్వ్ బ్యాంక్ ఎంపిసి చివరిసారిగా రెపో రేటును 14 నెలల క్రితం 2023 ఫిబ్రవరిలో మార్చిం ది. అప్పట్లో రెపో రేటును 6.50 శాతానికి పెంచారు. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం 5 శాతం పైన ఉండగా, 4 శాతం దిగువకు తీసుకోవాలని ఆర్బీఐ భావిస్తోంది. ఫిబ్రవ రి నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.09 శాతానికి తగ్గింది. మార్చి నెల గణాంకాలు ఇం కా విడుదల కాలేదు. డిసెంబర్ త్రైమాసికంలో జిడిపి వృద్ధి రేటు 8 శాతానికి పైగా ఉంది. మార్చి త్రైమాసికంలో మొత్తం ఆర్థి క సంవత్సరం 202324లో వృద్ధి రేటు 8 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని అంచ నా. ప్రస్తుత సిరీస్లో రిటైల్ ద్రవ్యోల్బణం కనిష్ట స్థాయికి దిగజారినప్పటికీ, ఆహార పదార్థాల పరంగా ద్రవ్యోల్బణం పరిస్థితి అనిశ్చితంగానే ఉందని గవర్నర్ చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం అంతా కాదు. కానీ ఇప్పుడు అదే పార్టీ బి ఆర్ ఎస్ గా పురుడు పోసుకున్న తర్వాత పూర్తిగా పతాక స్థాయి నుండి దిగజారి పడిపోయి ఓడిపోవలసి వచ్చింది. ఈ విషయంపై హాట్ కామెంట్ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్ పై జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ...

# టిఆర్ఎస్ ను బిఆర్ఎస్.. పేరు మార్చడంలోనే పెద్ద తంట..!?

✍ జయభేరి, హైదరాబాద్ :

గుణం మారాలి గాని పేరు మారిస్తే ఏం బాగుంటుంది అని వెనకటికి ఒకడు అన్నట్టు గుర్తు. ఇదే వరుస ఇప్పుడు 14 ఏళ్లు అధికారంలో ఉన్న పార్టీకి పూర్తిగా వర్తిస్తుంది. దీన్నే ప్రస్తావిస్తూ మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన కామెంట్ చేశారు. ఏదైతేనేం బి ఆర్ ఎస్ పార్టీగా నామకరణం చేసిన తర్వాత పూర్తిగా తెలంగాణలో అధికారంలో ఉన్న ఎదురుగాలి తాకి ఓడిపోవలసి వచ్చిందని వాపోయారు. ఈ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ ఆ దిశగా కార్యాచరణ జరుగుతుంది అంటూ కామెంట్ చేశారు.




**సరే బిఆర్ఎస్ నుంచి మీరు టిఆర్ఎస్ కు మార్చిన ఏం లాభం లేదు కానీ మీ గుణం మార్చుకుంటేనే మళ్ళీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలంగాణ ప్రజలు అంటున్నారు.. ఎర్రబెల్లి దయాకర్ రావు నువ్వు ఏమి ఆశించి కేసీఆర్ సంకన చేరావు అందరికీ తెలుసు. కనీసం చంద్రబాబు హయాంలో ఉన్నప్పుడు నీకు ఒక మంత్రి పదవి కూడా దక్కని స్థితిలో ఉన్న నీకు కెసిఆర్ సంకన చేరగానే మంత్రి పదవి ఇచ్చి నీ జీవితానికి అర్థం పరమార్థం చెప్పాడు.. ఇది జగమెరిగిన సత్యం. ఇక నువ్వు పార్టీలో ఉంటావా? ఉండవా? వేరే పార్టీలోకి వెళ్తావా? వెళ్ళవా? అనేది తర్వాత విషయం. మొత్తానికి మీ గుణం మార్చుకోకపోతే పేరు మార్చిన పార్టీ గుర్తు మార్చిన పెదగా మీరు సాధించేది ఏమీ లేదని తెలంగాణ ప్రజలు కుండబద్దలు కొట్టినట్టుగా చెప్తున్నారు. ఇప్పటికే మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకోకుండా నిద్ర పట్టక కాలు నొప్పిగా ఉన్న కర్ర పట్టుకుని తెలంగాణ పల్లెలు వెంట తిరుగుతూ రైతులను కలుస్తూ వారి బాధలను వివరించే ప్రయత్నాన్ని చేస్తున్నారు. ఇప్పుడైనా అధికారంలో ఉన్నప్పుడు ప్రగతిభవన్ దాటి బయటికి వచ్చినవా అని అడుగుతుండ్రు జనాలు?**

అధికారంలో ఉన్నప్పుడు మంత్రులు లేరు ?ఎమ్మెల్యే లేరు ?అధికారులు లేరు? ఎవ్వరిని కూడా దగ్గరికి రానివ్వకుండా అన్ని నువ్వే చేసిన ఘనకార్యానికి , పార్టీ పేరు మార్చడానికి ఏమైనా సంబంధం ఉందా!? తాజాగా చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు పేరు మారిస్తే మల్లేదో పొడుస్తాం సాధిస్తాం అని కలలు అవి కల్లలుగానే మిగిలిపోతాయి... ఎందుకంటే 14 సంవత్సరాల మీ దుష్ట పాలనను చూసిన ప్రజలు వన్ సైడ్ వార్గానే ఎలక్షన్ లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారు. అంతేకానీ పేరు మార్చారని కాదు.. మీ పద్ధతి మార్చుకోవాలని శాసనసభ ఎన్నికల్లో అధికారం మీ నుండి తీసేశారు తెలంగాణ ప్రజలు. అది తెలుసుకోకుండా తెలంగాణ రాష్ట్ర సమితిగా మళ్లీ కొనసాగిస్తామని చెప్పడం మీ అవివేకానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఒకవైపు 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వెళ్తున్న ఈ తరుణంలో ఏం మాట్లాడాలో తెలియక అర్థం కాక మాజీ మంత్రి ఎలా వెరీ దయాకర్ రావు తెల్ల ముఖం వేసుకొని ఏదేదో మాట్లాడేస్తున్నాడు. కష్టాల్లో ఉన్నప్పుడు స్వామి భక్తిని కొలిస్తే అది అతిగా వర్తిస్తుందని పాపం అతనికి తెలియట్లేదు. ఎందుకంటే కెసిఆర్ ఒక మోనార్క్ ఆయనను అంత పొగిడిన అంత తిట్టినా పర్యవసానం మాత్రం వేరువేరుగా ఉంటుంది. అది మాజీ మంత్రి కి ఎందుకు తెలియట్లేదు ఏమో అర్థం కావడం లేదు...

భారతీయ రాష్ట్ర సమితి అని పేరు మార్చుకొని సంకలు గుద్దుకున్నప్పుడు వరుస వచ్చిన వాళ్ళు నాడు కేసీఆర్ వెంట ఉండి తానా తందానా అని అనలేదా. ఏదో పేరు మారిస్తేనే అధికారం మళ్ళీ వస్తుందని అనుకునే మీ అమాయకత్వాన్ని రాజకీయ ఎర్రి పప్ప అని జనాలు అవహేళన చేస్తున్నారు...

**ఎందుకంటే తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ఆత్మగౌరవాన్ని తెలంగాణ సెంటిమెంటును రాజేస్తూ నిత్యం మంటను రగిలిస్తూ తెలంగాణ యువతను ఆత్మ బలిదానాలకు ఉసిగొల్పి మొత్తానికి తెలంగాణ రాష్ట్ర సాధన కార్యక్రమాన్ని సఫలం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని నేనే తెచ్చిన తెలంగాణ జాతిపిత నేనే అని చెప్పుకున్న కేసీఆర్ ఇప్పుడు భారత రాష్ట్రపతిగా మార్చిన తర్వాత అధికారం దురదృష్టవశాత్తు చేజారిపోయిన తగ్గేదేలే అంటూ కుంటి కాలుతో పల్లెల వెంట తిరిగి మరి రైతుల గోసను వివరించే ప్రయత్నం చేస్తున్నాడు. ఇక ఇదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగానే చురకలు అంటించారు.. కెసిఆర్ మాజీ సీఎం అయిపోయిన తర్వాత కాస్త మైండ్ కూడా పోయిందని ఎద్దేవ చేశారు. ఎందుకంటే మార్చి ఏప్రిల్ మే ఎండాకాలం ఎండాకాలంలో వర్షా లు ఎలా పడతాయి అంటూ ఎద్దేవా చేశారు.**

మొత్తానికి కేసీఆర్ పొలంబాట కానీ మరింకేదైనా కానీ ప్రజల వద్దకు రావడం అది కాంగ్రెస్ గొప్పతనమే అంటూ రేవంత్ రెడ్డి చెప్పడం జరుగుతున్న రాజకీయ పరిణామాలకు సంకేతం గా నిలుస్తున్నాయి.... వర్షాలు పడకపోవడం ఈ కరువు రావడం పూర్తిగా అది కెసిఆర్ పాలన తప్పే అంటూ పదేపదే మీటింగ్లలో సీఎం రేవంత్ రెడ్డి చెబుతుండడం దీనికి సమాధానాలు గత ప్రభుత్వంలోని నేతలు ఇస్తున్న అవేవీ పొంతన లేకుండా పోతున్నాయి...

ఇవేమీ తెలియని ఎర్రబెల్లి దయాకర్ రావు పాపం పేరు మార్చడంలోనే అపవాదు జరిగిందేమో అని భ్రమపడి ఆ పేరు మారుస్తున్నామంటూ మల్లొకసారి ప్రజలకు నమ్మకాన్ని కలిగించేలా ప్రజల వద్దకు వస్తున్నారు... ప్రజలకు ఈ నేతలు చెబుతున్న మాటలు వంట పడతాయో లేదో తెలియదు గాని ప్రస్తుతం కాంగ్రెస్ హవా నడుస్తుండడంతో ఇవన్నీ కాకి లెక్కలు గాలి మాటలు అన్నరీతిగా మారిపోతున్నాయి..



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

## కోర్టును ఆశ్రయం

రౌస్ అవెన్యూ కోర్టులో ఆమె తరఫు న్యాయవాది నితీష్ రాణా ప్రస్తావించారు. సీబీఐ దరఖాస్తును తమకు అందించలేదని.. కవితను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. కవిత పిటిషన్ పై ఎప్పుడు విచారణ జరుపుతారో శనివారం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరగా.. కోర్టు అందుకు అంగీకరించింది. తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. ఆ రోజు దీనిపై విచారిస్తామని న్యాయమూర్తి తెలిపారు. అప్పటివరకూ స్టేటస్ కో మెయింటైన్ చేయాలన్న కవిత తరఫు న్యాయవాది కోర్టును కోరారు. అయితే, వాదనలు విన్న తర్వాతే ఎలాంటి ఆదేశాలైనా జారీ చేస్తామని కోర్టు స్పష్టం చేసింది.ఢిల్లీ లిక్కర్ కేసులో అవినీతిపై సీబీఐ కేసు, మనీ లాండరింగ్ పై ఈడీ కేసులు నమోదయ్యాయి. సీబీఐ గతంలో కవిత ఇంటికి వచ్చి స్టేట్ మెంట్ రికార్డు చేసుకుంది. సుదీర్ఘ విరామం తర్వాత సీబీఐ కవితకు సమన్లు జారీ చేయగా.. తాను బిజీగా ఉన్నానని.. తన పిటిషన్ సుప్రీంకోర్టులో ఇంకా పెండింగ్ లో ఉందన్న కారణాలతో ఆమె హాజరు కాలేదు. 2022 జులై తర్వాత లిక్కర్ స్కాం వెలుగులోకి రాగా.. దాదాపు ఐదు నెలల తర్వాత అదే ఏడాది డిసెంబర్ లో తొలిసారి సీబీఐ కవితకు నోటీసులు జారీ చేసింది. 2022, డిసెంబర్ 11న తొలిసారి సీబీఐ అధికారులు ఆమెను హైదరాబాద్ లోని ఆమె నివాసంలో విచారించారు. సీఆర్పీసీ 160 ప్రకారం సాక్షిగా సుమారు 7 గంటలకు పైగా ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేశారు. తర్వాత సీఆర్పీసీ 91 కింద ఈ కేసుకు సంబంధించిన ఏవైనా ఆధారాలు ఉంటే సమర్పించాలని కోరుతూ నోటీసులు ఇచ్చారు. ఆ తర్వాత సీబీఐ నోటీసులు ఇచ్చినా కవిత హాజరు కాలేదు. కోర్టులో ఉన్న తన పిటిషన్ను కారణంగా చూపించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత నుంచి మరింత సమాచారం సేకరించాల్సి ఉందని.. ప్రశ్నించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కవిత తీహార్ జైలులో ఉండగా.. అక్కడే విచారిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన కొందరు కవిత పేరు ప్రస్తావించారని.. ఈ నేపథ్యంలో కవిత వాంగ్మూలాన్ని నమోదు చేయాల్సిన అవసరం ఉందని వివరించింది. దీన్ని పరిగణలోకి తీసుకున్న ప్రత్యేక కోర్టు కవితను విచారించేందుకు సీబీఐకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆమెను విచారించేందుకు ఒక రోజు ముందుగానే జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని సీబీఐకు కోర్టు స్పష్టం చేసింది.

# జనజాతర బహిరంగసభకు తరలివెళ్లిన నాయకులు



✍ జయభేరి, మేడిపల్లి, ఏప్రిల్06:

కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తుక్కుగూడలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకుటీ పి సి సి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో తుక్కుగూడ లో జరిగే జనజాతర బహిరంగసభకు వందలాది బస్సులు, కార్లలో తరలివెళ్లిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర కాంగ్రెస్ అద్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ అద్యక్షుడు తుంగతుర్తి రవి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల మహేష్ గౌడ్, కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, దర్గా సుధాకర్ రెడ్డి, శేరి సవితా కరుణాకర్ రెడ్డి, నాదం గౌడ్, కంది రంజిత్ రెడ్డి, శ్రీలత భద్రునాయక్, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# 4 నెలల్లో ఇంత దారుణమా...



**జయభేరి, కరీంనగర్, ఏప్రిల్ 6**

తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఈ దుస్థితి ఊహించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో రైతు దీక్షలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లోకి తిరిగితే.. సీఎం రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ఆవేదన చెందుతున్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని అడిగితే ఎన్నికల కోడ్ ఉందని అంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాలి. మేము కూడా ఉత్తరం రాస్తాం. కరువు వస్తే మమ్మల్ని తిడుతారా.? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది 14 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు. మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు.అప్పుడు వర్షాలు పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు వర్షాలు పడలేదని అంటున్నారు. ఎన్నికల ముందు రైతు బంధు కోసం రూ.7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ డబ్బులు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఆపింది. ఇప్పుడు ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితే ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారు.' అంటూ మండిపడ్డారు.'డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరఫున కొట్లాడకుండా ఆగుతామా?. వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలి. రైతు భరోసా, రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటెయ్యండి. రాని వాళ్లు మాకు ఓటెయ్యండి. హామీలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత ఉంది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. హామీలపై సర్కారును నిలదీద్దాం. 420 కాంగ్రెస్ హామీలను ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. 30 వేల ఉద్యోగాలు ఇచ్చా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి.. మీ ప్రభుత్వం వచ్చాక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. ఈ రోజు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. ప్రభుత్వం నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం.' అని కేటీఆర్ స్పష్టం చేశారు.



## మానవత్వం చూపిన మహర్షి

- టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్)

**జయభేరి, హైదరాబాద్ :**

గృహకల్ప కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) యూనియన్ ఆఫీస్ లో అటెండర్ గా పని చేస్తున్న మహమ్మద్ లతీఫ్ ఆడపిల్ల ఉన్నత చదువుల కొరకు ఆర్థిక సహాయమ చెక్ రూపంలో ఇచ్చి ఆదుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ గారు మాట్లాడుతూ సంఘంలో మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక వ్యవస్థతో చదువుకోవాలన్న సమర్థవంతమైన ఆడపిల్లలు చదువుకోలేకపోతున్నందుకు చింతిస్తూ, తన తల్లిదండ్రుల పేరు మీద తోచినంత ఆర్థిక సహాయం చేయడంలో ఉన్న ఆనందంతో జీవితం ధన్యం అవుతుందని, ఇలాంటి కార్యక్రమములో అందరూ ముందుకు రావాలని తెలిపారు.



## మొద్దు ప్రభుత్వాన్ని నిద్రలేపడానికి రైతు దీక్షలు

దేవరకొండ బస్టాండు ఎదుట బి ఆర్ ఎస్ ధర్నా

పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**జయభేరి, దేవరకొండ :**

వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు పరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం దేవరకొండ బస్టాండు ఎదుట బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దర్నాలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత పులి తిరగడంతో ఆందోళన

పశువుల కాపరిలు.. ఆ ప్రాంత రైతులు

**జయభేరి, చందంపేట :**



మండలంలోని నక్కలగండి టెన్నల్ 2 ప్రాంతంలో గత 15 రోజుల నుండి చిరుత పులి తిరుగుతుంది అని ఈ ప్రాంత పశువుల కాపరి లు రైతులు పాణం గుప్పెట్లో పెట్టుకుని వారి వ్యవసాయ పొలాలకు వెళుతున్నట్లు వారి ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం ఫారెస్ట్ అధికారులకు సంప్రదించగా ఈ ప్రాంత రైతులు సంప్రదించగా వెంటనే స్పందించి ఆ ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు దేవరకొండ ఫారెస్ట్ అధికారి సాయి ప్రకాష్ తెలిపారు ఈ ప్రాంతంలో బీట్ ఆఫీసుతోపాటు నలుగురు సిబ్బంది ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో మూగజీవులను తీసుకొని పశువుల కాపరి లు రైతులు అడవి ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని వారు సూచించినట్లు తెలిపారు. నక్కలగండి సొరంగ మార్గం. టెన్నల్ 2 మార్గంలో వ్యవసాయం చేస్తున్న వ్యవసాయ కాపరిళ్ళు నిర్మాణం పనులు జరుగుతుండగా ఆ కంపెనీలో పని చేస్తున్న కొందరు కార్మికులు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం వేరుశనగ పంట కోసం ఏర్పాటు చేసుకున్న బావిలో రోజు మాదిరిగానే అక్కడ ఆ ప్రాంతానికి వచ్చి చిరుత పులి నీరు తాగి వెళుతున్నట్లు ఈ ప్రాంత రైతులు తెలిపారు.. అడివి పందులను కూడా చంపడం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో మూగజీవులను చంపకుండా చిరుతపులిని పట్టాలని, ఈ ప్రాంత వ్యవసాయ మరియు కాపరిళ్ళు కోరుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో తెల్లదేవరపల్లి గ్రామం చందంపేట మండలం గ్రామంలో చిరుత పులి గత 15 రోజులుగా తిరుగుతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు ఈ విషయము పైన పేర్కొన్న అధికారులు ప్రతినిత్యం ఎలాంటి అంచనీయ ఘటనలు జరగకుండా చూడాలని అధికారులను కోరినట్లు రైతులు కోరారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి




**జయభేరి, మల్లాపూర్ :**

బస్టాప్ దగ్గర స్వర్గీయ శ్రీమతి ముస్కె సరస్వతి యాదవ్ జ్ఞాపకార్థం, దాతలు ముస్కె రాజమౌళి యాదవ్ వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఎమ్మెల్యే ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, నెమలీ రవి, అల్లాడి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**జయభేరి, మేడ్చల్ :**



దేశంలో ప్రస్తుతం భారతీయులు ఇష్టపడే పార్టీ బిజెపి అని ప్రజలు మరోసారి కాషాయ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని గిర్మాపూర్ కౌన్సిలర్ వంగేటి లావణ్య హనుమంతా రెడ్డి అన్నారు. శనివారం బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గిర్మాపూర్ లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లావణ్య మాట్లాడుతూ కార్యకర్తల కృషి, నాయకుల దిశా నిర్ధేశంతో ఇద్దరు ఎంపీలు ఉన్న బీజేపీ సంపూర్ణ మెజార్టీతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు.

అదే కృషితో తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో మెజారిటీ ఎంపీ స్థానాలు సాధించేందుకు కార్యకర్తలు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ వంగేటి రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు బొక్క మల్లారెడ్డి, బండి భిక్షపతి గౌడ్, చెల్కల అనిల్ రెడ్డి, బండి నాగరాజ్ గౌడ్, బండి బాబు గౌడ్, అరవింద్, వంగేటి మల్లారెడ్డి, ముక్కెర మురళీ కృష్ణ, చెల్కల శ్రీపాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, రాగం అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తోనే ప్రగతి సాధ్యం

- మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి
- కమలం గూటికి చేరిన లాల్ గడి మలక్ పేట్ ఎంపిటిసి
- కాంగ్రెస్, బీఆర్ ఎస్ ల తో అభివృద్ధి శూన్యం - ఈటెల



**జయభేరి, ఏప్రిల్ 5:**

బీజేపీ తోనే సమన్యాయం జరుగుతుందని మేడ్చల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి,శామీర్ పేట్ మండల అధ్యక్షుడు యాదగిరిలు అన్నారు. శామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ లోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపిటిసి రాజిరెడ్డి మరియు పలువురు నేతలు బీజేపీ సీనియర్ నాయకుడు ఈటెల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ ఎస్ పార్టీ గత పది ఏళ్లుగా చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ లు రెండు ఒక్కటే అని ఆరోపించారు. బిజెపి తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో బుద్ధి శ్రీనివాస్, పాక మల్లేష్, నాగరాజు, ఆకుల శ్రీనివాస్, కొర్వి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు లో ఎమ్మెల్యే



**జయభేరి, ఉప్పల్ :**

ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, స్టాడింగ్ కమిటీ మెంబర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్. చిలుక నగర్ డివిజన్ చిన్న మసిద్ లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం సాయంత్రం ఉప్పల్ ఎమ్మెల్యే, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. త్యాగానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ పట్టివేత

- మూడు చోట్ల అక్రమ పిడిఎస్ బియ్యం పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**జయభేరి, కామారెడ్డి, ఏప్రిల్ 06 :**



కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐ తిరుపయ్య సిబ్బంది తో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు దోమకొండ మండల కేంద్రంలో ప్రశాంత్ రైస్ మిల్లును తనిఖీ చేయగా కస్పా ప్రశాంత్ తండ్రి రవి అనే వ్యక్తి అక్రమంగా నిలువ ఉంచినా 17 బస్తాల పిడిఎస్ బియ్యం దాదాపు 11 క్వింటాళ్లు,మూడు టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిళ్లను పట్టుకున్నారు.అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తి పై దోమకొండ పోలీసులు కేసు నమోదు చేసారు.భిక్కనూర్ మండలం తిప్పపూర్ గ్రామనికి చెందిన విరమల్లి లక్ష్మీ నారాయణ దగ్గర 2.50 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.కామారెడ్డి పట్టణానికి చెందిన పబ్బా మురళికి సంబంధించిన సుమారు 14 క్వింటాళ్ల 50 కిలోల వరకు ఉన్న పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ సిఐ తిరుపయ్య పట్టుకుని కేసు నమోదు చేశారు.జిల్లాలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలించి,అధిక ధరలకు అమ్మిన,నిల్వ ఉంచిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు.



## జిల్లా కోర్టులో నూతన చట్టాలపై అవగాహన సదస్సు



**జయభేరి, కామారెడ్డి, ఏప్రిల్ 06 :**

కామారెడ్డి జిల్లా కోర్టు సముదాయ భవనం లో శనివారం నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.డైరెక్టర్ ఆఫ్ ప్రాసెక్యూషన్ ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి శనివారం కామారెడ్డి జిల్లా కోర్టు భవన సముదాయంలో సాధారణ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ లకు నూతన చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ అశోక్ శివరాం నాయక్, అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ నిమ్మ దామోదర్ రెడ్డి,కావేటి శేషు,కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి,భిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్, కామారెడ్డి సబ్ డివిజన్ ఎస్సై లు,కోర్టు లైసనింగ్ ఆఫీసర్స్ శ్రీరాం హన్మాండ్లు,అలిమోద్దీన్,కోర్టు కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఆడవాళ్లు మీకు జోహార్లు ప్రోగ్రాం



**జయభేరి, దేవరకొండ :**

శ్రీ వాసవి కళ్యాణమండపం లో E TV ఆడవాళ్లు మీకు జోహార్లు ప్రోగ్రాం యాంకర్ రవి నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. యాంకర్ రవి మాట్లాడుతూ.. దేవరకొండ మహిళ రానులు చాలా చలాకి గా చాలా హుందాతనంగా ఉత్సాహంగా ప్రోగ్రాం విజయవంతం చేసినారని తెలియజేసినారు.




## పదిహేడో సీజన్‌లో
# కోహ్లీ తొలి సెంచరీ.. రాజస్థాన్ లక్ష్యం..?

ఐపీఎల్ అంటేనే పూనకం వచ్చినట్టు ఆడే విరాట్ కోహ్లీ(113 నాటౌట్ : 72 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్సర్లు) సెంచరీతో చెలరేగాడు. హ్యాట్రిక్ విజయాలతో జోరుమీదున్న రాజస్థాన్ రాయల్స్‌కు వాళ్ల సొంత స్టేడియంలోనే చుక్కలు చూపించాడు. తొలి ఓవర్ నుంచే రాజస్థాన్ బౌలర్లను ఉతికారేసిన విరాట్.. ఈ సీజన్‌లో తొలి శతక వీరుడిగా నిలిచాడు. తనకు అచ్చిరాని జైపూర్‌లో కోహ్లీ సంచలన బ్యాటింగ్‌తో బెంగళూరుకు భారీ స్కోర్ అందించాడు. కెప్టెన్ డూప్లెసిస్(44) కూడా ధాటిగా ఆడడంతో ఆర్సీబీ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 183 రన్స్ కొట్టింది. నిరుడు సీజన్‌లో రెండు సెంచరీతో చెలరేగిన కోహ్లీ.. రాజస్థాన్ బౌలర్లకు తన బ్యాట్ పవర్ చూపించాడు. పవర్ ప్లేలో చితక్కొట్టిన అతడు ఆ తర్వాత దొరికిన బంతిని దొరికినట్టు బౌండ్రీ దాటించాడు. పరాగ్ ఓవర్లో సిక్సర్ బాది ఫిఫ్టీకి చేరువైన విరాట్ ఆర్సీబీ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే.. హాఫ్ సెంచరీకి చేరువైన డూప్లెసిస్(44) చాహల్ బౌలింగ్‌లో బట్లర్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత వచ్చిన గ్లెన్ మ్యాక్స్‌వెల్(1) మరోసారి నిరాశపరిచాడు. బర్గర్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కొత్త బ్యాటర్ సౌరవ్ చౌహన్() ఒక సిక్సర్‌తో ఫర్వాలేదనిపించినా.. యశస్వీ క్యాచ్ పట్టడంతో వెనుదిరిగాడు. ఆ తర్వాత ఆ తర్వాత కోహ్లీ మరింత రెచ్చిపోయి ఆడాడు. బర్గర్ ఓవర్లో సింగిల్ తీసి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో, ఆర్సీబీ 183 పరుగులు స్కోర్ చేసింది. రాజస్థాన్ బౌలర్లలో చాహల్ రెండు వికెట్లు పడగొట్టాడు.



# జాతీయ శిబిరానికి సంగీత

జూనియర్ ఆసియా చాంపియన్‌షిప్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారత అథ్లెటిక్స్ శిక్షణా శిబిరానికి తెలంగాణ యువ అథ్లెట్ దొడ్ల సాయిసంగీత ఎంపికైంది. దుబాయ్ వేదికగా ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు జరుగనున్న జూనియర్ ఆసియా టోర్నీ కోసం బెంగళూరు సాయ్ కేంద్రంలో అథ్లెట్లు శిక్షణ పొందనున్నారు. ఇందులో 62 మంది అథ్లెట్లు, 15 మంది కోచ్‌లు ఎంపికయ్యారు. తెలంగాణ నుంచి నాగపురి రమేశ్ చీఫ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు.





# రాజస్థాన్ రాయల్స్‌దే విజయం

- కోహ్లీ కొట్టుడు.. బట్లర్ బాదుడు
- సూపర్ సెంచరీలతో విజృంభణ
- బెంగళూరుకు తప్పని పరాభవం

ఐపీఎల్‌లో మరో పోరు అభిమానులను కట్టిపడేసింది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్లుగా ప్రశంసలు పొందుతున్న విరాట్ కోహ్లీ, జాస్ బట్లర్ ఒకే మ్యాచ్‌లో సెంచరీలతో విరుచుకుపడితే రెండు కండ్లు చాలవనుకో. శనివారం రాజస్థాన్ రాయల్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) పోరులో ఇదే జరిగింది. తొలుత రాజస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడుతూ విరాట్ సెంచరీతో విజృంభిస్తే.. రాజస్థాన్ విధ్వంసకారుడు బట్లర్ ఆఖరి బంతికి సిక్స్‌తో శతకగర్జన చేశాడు. మొత్తంగా రెండు సూపర్ సెంచరీలు నమోదైన మ్యాచ్‌లో బెంగళూరుపై రాజస్థాన్‌దే పైచేయి అయ్యింది.

ఐపీఎల్‌లో రాజస్థాన్, బెంగళూరు మ్యాచ్ అభిమానులకు పసందైన విందు అందించింది. టికెట్ ధరకు రెండింతల మజాను ఫ్యాన్స్ పొందారు. శనివారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 6 వికెట్ల తేడాతో ఆర్సీబీపై అద్భుత విజయం సాధించింది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలతో రాయల్స్ 8 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటే.. ఆర్సీబీ నాలుగో ఓటమితో ఎనిమిదో స్థానానికి పరిమితమైంది. ఆర్సీబీ నిర్దేశించిన 184 పరుగుల లక్ష్యఛేదనలో రాజస్థాన్ 19.1 ఓవర్లలో 189/4 స్కోరు చేసింది. బట్లర్(58 బంతుల్లో 9ఫోర్లు, 4సిక్స్‌లు)సూపర్ సెంచరీతో కదంతొక్కగా, కెప్టెన్ శాంసన్(42 బంతుల్లో 69, 8ఫోర్లు, 2 సిక్స్‌లు) సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. టోప్లే(2/27) రెండు వికెట్లు తీశాడు. తొలుత విరాట్ కోహ్లీ(72 బంతుల్లో 113 నాటౌట్, 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) శతక విజృంభణకు తోడు కెప్టెన్ డుప్లెసిస్(44) ఆకట్టుకోవడంతో బెంగళూరు 20 ఓవర్లలో 183/3 స్కోరు చేసింది. మ్యాక్స్‌వెల్(1), సౌరవ్ చౌహాన్(9), గ్రీన్(5 నాటౌట్) స్వల్ప స్కోర్లకే పరిమితమయ్యారు. చాహల్(2/34), బర్గర్(1/33) రాణించారు. సెంచరీతో జట్టు విజయంలో కీలకమైన బట్లర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఆదివారం ఐపీఎల్‌లో డబుల్ ధమాకా పోరు అభిమానులను అలరించనుంది.

నిర్దేశిత లక్ష్యఛేదనలో రాజస్థాన్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. టోప్లే ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే ఓపెనర్ యశస్వి జైస్వాల్(0) పరుగులేమి చేయకుండానే నిష్క్రమించాడు. ఈ తరుణంలో క్రీజులోకొచ్చిన శాంసన్, బట్లర్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరు పసలేని ఆర్సీబీ బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొంటూ స్కోరుబోర్డును ముందుకు నడిపించారు. ఆదిలో కొంత నెమ్మదిగా ఆడిన బట్లర్ క్రీజులో కుదురుకున్నాక బ్యాటుకు పనిచెప్పాడు. మరోవైపు మంచి టచ్‌లో ఉన్న శాంసన్..ఆర్సీబీ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తూ బౌండరీలతో రాణించాడు. ఫలితంగా పవర్ ప్లే ముగిసే సరికి రాయల్స్ వికెట్ కోల్పోయి 54 పరుగులు చేసింది. ఈ క్రమంలో బట్లర్ తొలుత అర్ధసెంచరీ పూర్తి చేసుకోగా, శాంసన్ అతన్ని అనుసరించాడు. ఈ జోడీని విడదీసేందుకు కెప్టెన్ డుప్లెసిస్ ఎన్ని ప్రయోగాలు చేసినా లాభం లేకపోయింది. దీనికి తోడు ఆర్సీబీ చెత్త ఫీల్డింగ్ రాయల్స్‌కు కలిసొచ్చింది. సిరాజ్ ఇన్నింగ్స్ 15వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన శాంసన్ రెండో వికెట్‌గా వెనుదిరగడంతో 148 పరుగుల భాగస్వామ్యం బ్రేక్ అయ్యింది. ఆ తర్వాత వచ్చిన పరాగ్(4), జురెల్(2) వెంటవెంటనే ఔటయ్యారు. ఆఖర్లో హెట్‌మైర్(11 నాటౌట్) జతగా బట్లర్ జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. ఆఖరి ఓవర్లో విజయానికి ఒక పరుగు అవసరమైన దశలో బట్లర్ సిక్స్ కొట్టి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తొలుత టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్..బెంగళూరును బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. లీగ్‌లో సూపర్ ఫామ్‌మీదున్న విరాట్ కోహ్లీ, కెప్టెన్ డుప్లెసిస్‌తో కలిసి జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. రాజస్థాన్ బౌలింగ్‌ను ఆది నుంచే తమదైన ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్న ఈ జోడీ స్కోరుబోర్డుకు అలవోకగా పరుగులు జత చేశారు. ముఖ్యంగా కోహ్లీ..బర్గర్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్ నుంచే బౌండరీలతో దూకుడు ప్రదర్శించాడు. వీరిద్దరు పరుగులు సాధించడంలో పోటీ ప్రదర్శించారు. వీరి దూకుడు ఐదోఓవర్లో అశ్విన్ మూడు పరుగులే ఇచ్చి ఒక రకంగా అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేశాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి బెంగళూరు వికెట్ కోల్పోకుండా 53 పరుగులు చేసింది. ఓవైపు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో రాజస్థాన్ ప్రయత్నిస్తే..అంతే దీటుగా కోహ్లీ, డుప్లెసిస్ పరుగులు సాధించేందుకు ప్రయత్నించారు. బౌల్ట్ తొమ్మిదో ఓవర్లో డుప్లెసిస్ రెండు సిక్స్‌లు బాదితే.. చాహల్ ఓవర్లో కోహ్లీ సిక్స్ అరుసుకున్నాడు. పరాగ్ 11వ ఓవర్లో డుప్లెసిస్ ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఈ క్రమంలో 39 బంతుల్లో కోహ్లీ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. వీరిని అడ్డుకునేందుకు స్పిన్ ద్వయం అశ్విన్, చాహల్‌ను ప్రయోగించడం రాజస్థాన్‌కు కలిసొచ్చింది. ఇన్నింగ్స్ జోరందుకుంటున్న తరుణంలో చాహల్ బౌలింగ్‌లో 65 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కోహ్లీ క్యాచ్‌ను బర్గర్ జారవిడువగా, డుప్లెసిస్‌కు మరోమారు లైఫ్ లభించింది. అయితే మరుసటి బంతికే బట్లర్ క్యాచ్‌తో డుప్లెసిస్ ఔట్ కావడంతో తొలి వికెట్‌కు 125 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత క్రీజులోకొచ్చిన మ్యాక్స్‌వెల్(1), సౌరవ్ చౌహాన్(9) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగి తీవ్రంగా నిరాశపరిచారు. ఓవైపు సహచరులు నిష్క్రమిస్తున్నా.. కోహ్లీ కొట్టుడు మాత్రం ఆపలేదు. గ్రీన్(5 నాటౌట్) జతగా కోహ్లీ ఐపీఎల్ కెరీర్‌లో ఎనిమిదో సెంచరీని ఖాతాలో వేసుకున్నాడు.

**సంక్షిప్త స్కోర్లు : బెంగళూరు:** 20 ఓవర్లలో 183/3(కోహ్లీ 113 నాటౌట్, డుప్లెసిస్ 44, చాహల్ 2/34, బర్గర్ 1/33), **రాజస్థాన్:** 19.1 ఓవర్లలో189/4 (బట్లర్ 100 నాటౌట్, శాంసన్ 69, టోప్లే 2/27, సిరాజ్ 1/35)

ఎండలు దంచికొడుతున్నాయి. ఇలాంటి సమయంలో సరైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. అందులో భాగంగా సబ్జా గింజలు తినండి.




## వేసవిలో రోజూ సబ్జా గింజలను తీసుకుంటే
# ఎలాంటి సమస్యా దరిచేరదు

వేసవి కాలం వచ్చింది. వేసవి తాపాన్ని చల్లార్చి మన ఆరోగ్యాన్ని కాపాడే ఆహారాన్ని వెతుక్కునే సమయం ఇది. తీవ్రమైన వేడితో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే ఈ సమయంలో మంచి ఆహారం తీసుకోవాలి. మానవ శరీరాన్ని డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలి. అప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. వేసవిలో సరైన ఫుడ్ తీసుకోకుంటే.. ఇది డీహైడ్రేషన్, పోషకాహారలోపానికి దారితీస్తుంది. మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి మీ ఆహారంలో చేర్చుకోగల అనేక ఆహారాలు ఉన్నాయి. తక్షణమే అందుబాటులోకి వచ్చే చవకైనవి ఉపయోగించడం ఉత్తమం. సబ్జా గింజలు అందులో ఒకటి. ఈ వేసవిలో సబ్జా గింజలను ఎందుకు తీసుకోవాలి? దాని వల్ల కలిగే లాభాలు ఏంటో చూద్దాం.

సబ్జా గింజలు వాటి పొడి బరువును 4 రెట్లు వరకు నీటిలో పెంచుకుంటాయి. జెల్లీ లాంటి పదార్థాన్ని ఏర్పరుస్తాయి. ఈ హైడ్రోజెల్ ప్రాథమికంగా ఎలక్ట్రోలైట్స్, నీటికి మూలం. ఇది వేసవి చెమట సమయంలో మీరు కోల్పోయిన అన్ని ఆర్ద్రీకరణను పునరుద్ధరిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం సబ్జా గింజలు మీ పేగులపై జీర్ణక్రియ తర్వాత ప్రభావాన్ని తగ్గిస్తాయి. ఇది పేగులను నయం చేయడంలో సహాయపడుతుంది. వేసవిలో వేడి, అధిక సూర్యరశ్మి, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత కారణంగా ఇది పేగు కదలికలో సమస్యలను కలిగిస్తుంది. వేసవిలో ఎసిడిటీ సంబంధిత సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. సబ్జా విత్తనాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. సబ్జా గింజల్లో విటమిన్ ఇ, క్రోమియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఇన్సులిన్ చర్యను మెరుగుపరచడంలో, మధుమేహాన్ని మెరుగ్గా నియంత్రించడంలో సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్ యాక్టివిటీ ఆరోగ్యకరమైన చర్మానికి కూడా గ్రేట్ గా సహాయపడుతుంది. ముఖ్యంగా వేసవిలో మొటిమల సమస్యలు, వడ దెబ్బ ఎక్కువగా ఉన్నప్పుడు, క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సబ్జా గింజలు డైటరీ ఫైబర్తో నిండి ఉన్నాయి. ఇది ఆకలిని అణిచివేస్తుంది. అతిగా తినడం, అధిక కేలరీల తీసుకోవడం నిరోధిస్తుంది. ఇందులోని ఆల్ఫాలినోలెనిక్ యాసిడ్ కంటెంట్ శరీరంలో కొవ్వును వేగంగా కాల్చడానికి సహాయపడుతుంది. వేసవిలో మలబద్ధకం అనేది సాధారణ సమస్య. కానీ సబ్జా గింజల్లో పీచు ఎక్కువగా ఉన్నందున మీ పేగు కదలికలు మెరుగుపడతాయి. అందువల్ల మలబద్ధకాన్ని సులభంగా నయం చేయవచ్చు. 12 టీస్పూన్ల సబ్జా గింజలను తీసుకుని వాటిని ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మీరు వాటిని మీ స్మూతీస్, పెరుగు, జ్యూస్లలో కలపవచ్చు. మీకు ఇష్టమైన డెజర్ట్లకు జోడించవచ్చు. వేసవిలో సబ్జా గింజలు తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండండి.

# మూవీభేరి







# జూన్‌లో ఇండియన్2

దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్న 'ఇండియన్2' చిత్రంపై తాజా అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాను జూన్ నెలలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కమల్‌హాసన్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో 1996లో వచ్చిన సంచలన చిత్రం'ఇండియన్'కు సీక్వెల్ ఇది. ఇందులో అవినీతికి వ్యతిరేకంగా పోరాడే స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా కమల్‌హాసన్ కనిపించనున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో కమల్‌హాసన్ తెల్లటి ధోతి, కుర్తా ధరించి ఉన్నారు. చేతులకు సంకెళ్లు వేసి వున్నాయి. ఈ సీక్వెల్‌లో సేనాపతి అవినీతిపై చేసే పోరాటం సరికొత్త పంథాలో ఉంటుందని, చక్కటి సామాజిక సందేశంతో సినిమా ఆకట్టుకుంటుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్‌ప్రీత్‌సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్నందిస్తున్నారు.

# రొమాంటిక్ కామెడీ డియర్

జీవీ ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా 'డియర్'. ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి.పృథ్వీరాజ్ నిర్మించారు. తమిళం, తెలుగు భాషల్లో వరుసగా ఈ నెల 11, 12వ తేదీల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. శనివారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. దీనికి యువ హీరో నాగచైతన్య వాయిస్ ఓవర్ అందించారు. ట్రైలర్‌లో నూతన వధూవరులుగా జీవీ ప్రకాష్‌కుమార్, ఐశ్వర్య రాజేష్ కనిపించారు. నాగచైతన్య వాయిస్ ఓవర్ ప్రధానాకర్షణగా నిలిచింది. ఫ్యామిలీ కామెడీ డ్రామాగా రూపొందిన ఈ చిత్రాన్ని తెలుగులో అన్నపూర్ణ స్టూడియోస్, ఏషియన్ సినిమాస్ విడుదల చేస్తున్నాయి. కాళి వెంకట్, ఇళవరసు, రోహిణి, తలైవాసల్ విజయ్ తదితరులు చిత్ర తారాగణం.



# మళ్లీ ప్రేమ పాఠాలు

అసలు ఉందో లేదో అన్నట్టుగా ఉన్న తన పిడికెడంత నడుము ఒంపుల్లో పోరగాళ్లందరినీ గింగిరాలు తిప్పేసింది ఇలియానా. ఈ గోవా బ్యూటీ నడుం అందాలను చూసి మనసు పారేసుకోని పోరగాడు లేడంటే నమ్మండి. తనదైన అందం, అభినయంతో సినీ ప్రేక్షకులందరూ తనతో ప్రేమలో పడేలా చేసిన ఈ చిట్టి నడుము చిన్నది తాను మాత్రం యూఎస్‌కు చెందిన మైఖేల్ డోలన్‌తో ప్రేమలో పడింది. కొంతకాలం ప్రేమించుకున్న ఈ జంట 2023లో పెండ్లి పీటలెక్కడం, వీరి ప్రేమకు గుర్తుగా అదే ఏడాది చివరిలో ఓ బుడ్డోడు పుట్టడం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం తన కొడుకు కోవా ఫీనిక్స్ డోలన్, భర్త డోలన్‌తో ఆనందంగా జీవితం గడుపుతున్న ఇలియానా ఇటీవల ప్రేమ గురించి చెప్పిన పాఠాలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.

ప్రేమ పాఠాలు అనగానే ఏవేవో ఊహించుకోకండి. ఆమె చెప్పింది స్వీయ ప్రేమ గురించే సుమా! ఇటీవల ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆమె చెప్పిన స్వీయ ప్రేమ ముచ్చట్లు ఆసక్తిగా ఉన్నాయి. తన భాగస్వామితో కలిసి పనిచేస్తున్నట్టు చెప్పిన ఇలియానా డోలన్‌ను ఉద్దేశిస్తూ 'ఎప్పటికీ ఉత్తమమైన వ్యక్తి' అని ట్యాగ్ చేసింది. స్వీయ నియంత్రణతో గుండె పగలకుండా ఆపడం ఎలాగో రాసి ఉన్న ఓ పేజీని షేర్ చేసింది. దురుసుగా ప్రవర్తించడం మంచిదికాదని, వ్యక్తిత్వం కోల్పోయే పరిస్థితి తెచ్చుకోకూడదని చెప్పుకొచ్చింది.

మనల్ని మనం ప్రేమించుకోకపోతే మనల్ని ప్రేమించలేని వ్యక్తులకు లోకువ కాక తప్పదని హెచ్చరించింది. సో, ఈ కందిరీగ నడుం సుందరి చెప్పినట్టు మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం ఇప్పుడే మొదలుపెట్టండి. అలా కొన్నాళ్లు పోతే దాని ఫలితం మీకే తెలుస్తుంది! అన్నట్టూ.. ఇలియానా త్వరలో ఓ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో వెండితెరపై మళ్లీ కనిపించనుంది. 'దో ఔర్ దో ప్యార్' పేరుతో తెరకెక్కిన ఈ సినిమాలో విద్యాబాలన్, ప్రతీక్ గాంధీ, సెంథిల్ రామమూర్తి కూడా నటించారు. శీర్షా గుహా ఠాకుర్తా దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రం ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకు రానున్నది.

# ఏం కావాలయ్యా మీకూ..?

అందాలు ఆరబోసే హీరోయిన్ల ఫొటోలకు ఆదరణ ఉండనిదెప్పుడు? ఓ సెలెబ్రిటీ పిక్ సోషల్ మీడియాలో ఇలా అప్‌లోడ్ అవ్వడంతోనే గంటల్లో మిలియన్ల వ్యూస్ వచ్చేస్తుంటాయి. ఫాలోవర్స్, లవర్స్ మరీ ఇంతలా చూసేస్తుంటే ఫొటోగ్రాఫర్లు మాత్రం స్టిల్స్ కోసం ఎగబడకేం చేస్తారు? పాపం అలా లెన్స్ జూమ్ చేస్తూ కనిపించీ కనిపించనట్టుగా ఉన్న ఆ బాలీవుడ్ భామ అందాల్ని ఒడిసి పట్టేయాలని ప్రయత్నించిన ఫొటోగ్రాఫర్లకు మడతడిపోయింది.

ఔను, బిగ్‌బాస్ (హిందీ) షో ఫేమ్ అయేషా ఖాన్ ఇటీవల స్టిల్ ఫొటోగ్రాఫర్లను తెగ తిట్టిపోసిందట. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లోని మోత.. లిరికల్ సాంగ్‌లో తన గ్లామర్‌తో అభిమానుల గుండెల్ని ఓ మోత మోగించిందీ సుందరి. ఈ సినిమా మేలో విడుదల కానుండగా, అయేషా ఖాన్ నటించిన మరో సినిమా 'ఓం భీమ్ బుష్' ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమాలతో తెలుగు నాట పాపులర్ అయిన ఈ బ్యూటీ పబ్లిక్ ఈవెంట్లలో బిజీగా ఉంటున్నది.

ఈ నేపథ్యంలో ఫొటోగ్రాఫర్లు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారంటూ వారిపై చిందులు వేసిందట. హద్దు మీరి సెలెబ్రిటీల ఫొటోలు తీస్తున్నారంటూ ఆరోపించింది. ఫొటోగ్రాఫర్ల అసభ్య ప్రవర్తన, అనుచిత కోణాల గురించి ఇన్‌స్టాగ్రామ్‌లో వరుస పోస్టులతో చెలరేగిపోతున్నది. అమర్యాదగా ప్రశ్నిస్తారంటూ, అసౌకర్య క్షణాల్లో ఫొటోలు తీస్తారంటూ తప్పు పట్టింది. 'ఏమిటి ఈ యాంగిల్స్? ఎక్కడ జూమ్ చేస్తున్నారు? అనుమతి అక్కర్లేదా?!..' అంటూ ప్రశ్నించింది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com